

# త్వరలో సీఐఆర్ హెడ్ క్వార్టర్ ప్రారంభోత్సవం

**సిద్ధిపేట, సిరి న్యూస్ :** నూతనంగా నిర్మించిన సిఐఆర్ హెడ్ క్వార్టర్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ పరిశీలించారు. త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రారంభోత్సవం వరకు మిగిలిన చిన్నచిన్న పనులు పూర్తిచేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన సిఏఆర్ హెడ్ క్వార్టర్ సందర్శించి మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని హౌసింగ్ బోర్డ్ ఏఈ సుధాకర్ మరియు పోలీస్ అధికారులకు సూచించారు. సిఏఆర్ హెడ్ క్వార్టర్ సువిశాలంగా 10,000 ఎస్ఎఫ్టి తో నిర్మించడం జరిగిందన్నారు, గ్రౌండ్ ఫ్లోర్ లో ఆయుధాల గది, స్టోర్ రూమ్, ఎంటిఓ ఆఫీస్, వర్క్ స్టేషన్, ఆర్ఐ అడ్మిన్ రూమ్స్ కలవు... 10,000 ఎస్ఎఫ్టి ఫస్ట్ ఫ్లోర్ లో ఏఆర్ అడిషనల్ డీసీపీలు ఛాంబర్స్, నాలుగు ఆర్ఐ చాంబర్స్, ఆర్ఎస్ఐ వర్క్ స్టేషన్స్, ఉమెన్ రెస్ట్ రూమ్, అధికారులందరి

▪ సీపీ అనురాధ



వర్క్ స్టేషన్ తో విశాలంగా నిర్మించడం జరిగింది దాదాపు నిర్మాణం పూర్తయింది చిన్న చిన్న పనులు ఉంటే త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు కమిషనర్ మేడమ్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, కార్తీక్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీ నితిన్, రాష్ట్ర పోలీస్ సంఘము ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు కోసం ఢిల్లీలో ధర్నా

- కార్పొరేషన్ ఏర్పాటుతోనే అభ్యున్నతి
- రెడ్డి జాగృతి అధ్యక్షుడు మొకిలి నర్సింహ రెడ్డి




**జహీరాబాద్ ఆగస్టు 20 (సిరి న్యూస్) :** హలో రెడ్డి చలో ఢిల్లీ-రెడ్డి జాగృతి" ఆధ్వర్యంలో మంగళవారం నుండి బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. 36 గంటల దీక్షలో భాగంగా రెండవ రోజు ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. జాతీయస్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ దీక్ష చేపట్టారు. కార్పొరేషన్ ఏర్పాటుతోనే అభ్యున్నతి రెడ్డి జాగృతి" అధ్యక్షుడు మొకిలి నర్సింహ రెడ్డి, జాతీయస్థాయిలో రెడ్డి కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తేనే అర్హులైన రెడ్డి సామాజిక వర్గానికి సముచిత న్యాయం, అభ్యున్నతి దక్కనుందని జహీరాబాద్ మండలం, మల్చెల్మ గ్రామ నివాసి, జహీరాబాద్ నియోజకవర్గం "రెడ్డి జాగృతి" అధ్యక్షుడు మొకిలి నర్సింహ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ దీక్ష వద్ద మంగళవారం బుధవారం రెండవ రోజు జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందక నష్టపోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో "రెడ్డి జాగృతి" వ్యవస్థాపన అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, మల్లు రవి, జహీరాబాద్ నియోజకవర్గం నుండి గౌరవ అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిరి విలేఖరిని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

- ఆర్థిక సాయం అందజేసిన మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**ఆందోల్ ఆగస్టు 20 (సిరి న్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం సిరి న్యూస్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న జెల్ల బాగయ్య ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో ఎడమకాలు విరిగిందని హైదరాబాదులోని వైద్యులు నిర్ధారించారు. పాపం ఆ రిపోర్టర్ ఓ నిరుపేద. ఈ విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా ఫోన్ చేసి బాగయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, తోటి మైనార్టీ నాయకులు బుధవారం విలేఖరి ఇంటికి వెళ్లి బాగాయ్య ఆరోగ్య పరిస్థితి గురించి పరామర్శించారు. త్వరలోనే కోరుకుంటావని, మేమందరం మీకు అండగా ఉంటామని వారన్నారు. తమ పిల్లలకు చదువు నిమిత్తం కూడా తాము బాధ్యత తీసుకుంటామని చిట్టిబాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఎవరికి ఏమి జరిగినా తాను బాధ్యత తీసుకుంటానని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించి నందుకు సంతోషంగా ఉందని పాత్రికేయ మిత్రులు బాగయ్య కోలుకునే వరకు మీ కుటుంబానికి అండగా ఉంటామని కౌన్సిలర్ చిట్టిబాబు పేర్కొన్నారు. ఇదే విషయమై ఆరోగ్య శాఖ మంత్రికి కలిసి పూర్తి వివరాలు తెలియజేస్తామని మనో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు నచ్చదు చెప్పడం జరిగిందని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు పేర్కొన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు తమ వంతుగా 5000 రూపాయలు (సిరి) రిపోర్టర్ బాగయ్య కుటుంబానికి అందజేశారు. ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, తుడుం యాదయ్య, ఎండి ఖలెద్, మైనార్టీ నాయకులు అబ్బాస్, చోటు ఖాన్, కాంగ్రెస్ నాయకులు పోచయ్య, ఇమ్రాన్, సోహియాల్, అంజి, సల్మాన్ ముఖిమ్, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ జయంతి

- నివాళులర్పించిన కాట శ్రీనివాస్ గౌడ్

**అమీన్ పూర్ ఆగస్టు 20 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారతదేశ మాజీ ప్రధాన మంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మృతిని స్మరించుకుంటు ఘనంగ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రాజీవ్ గాంధీ ఆధునిక భారతానికి పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని, ఐటీ, టెలికాం రంగాలను దేశానికి పరిచయం చేసి దేశ అభివృద్ధికి బాటలు వేశాడని. ఆయన కలలను నెరవేర్చడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మం" అని పేర్కొన్నారు. 21 సంవత్సరాలు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు చేసిన ఘనత రాజీవ్ గాంధీది అని, దేశానికి సేవ చేసే సమయంలో ప్రాణాలు అర్పించడం జరిగిందని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండల, గ్రామాల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

